# బీసీ సబ్ ప్లాన్ తక్షణమే ఏర్పాటు చేయాలని నర్మేట ఎమ్మార్వో కి వినతి పత్రం

**సామాన్యుడి అస్త్రం జనగామ** తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షురాలు చెరుకూరి మౌనిక సూచన మేరకు ఎస్సీ ఎస్టీ తరహా బీసీలకు ప్రత్యేకమైన సబ్ ప్లాన్ తక్షణమే ఏర్పాటు చేయాలి అని నర్మేట ఎమ్మార్వో కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అనంతరం తెలంగాణ రాజ్యాధికార పార్టీ మండల అధ్యక్షుడు కూకట్ల కృష్ణ , మండల ప్రధాన కార్యదర్శి ప్రజ్ఞాపురం గణేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఎస్సీ ఎస్టీ తరహా బీసీ సబ్ ప్లాన్ తక్షణం ఏర్పాటు చేయాలని, బడ్జెట్లో మేమెంతో మాకు అంత వాటా ప్రవేశపెట్టి, బీసీల కోసం మొత్తం ఖర్చు చేయాలని బీసీల ఆర్థిక సామాజిక అభివృద్ధి కోసం కృషి చేయాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది, రాబోయే ఎంపీటీసీ ,జడ్పిటిసి ఎన్నికలో బీసీ లకు 42 రిజర్వేషన్ అమలు చేసిన తర్వాతే రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించాలని , అదేవిధంగా చట్టసభలో బీసీలకు 50 రిజర్వేషన్ అమలు చేయాలని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం లాగా బీసీల కూడా బీసీ భద్రత చట్టం తేవాలని బీసీ విద్యార్థుల కోసం ప్రతి మండలంలో బహుజన గురుకుల పాఠశాలలో కళాశాలలు ఏర్పాటు చేయాలి, విదేశీ విద్యానిధి పథకాన్ని మరింత సులభతరం చేయాలి, నిరుద్యోగ బిసి యువతకు మరియు కుల వృత్తుల వారికి ఎలాంటి షరతులు లేకుండా సబ్సిడీతో కూడిన రుణాలు మంజూరు చేయాలి, రాష్ట్రంలో బీసీల సామాజిక ఆర్థిక స్థితిగతులపై ప్రభుత్వం చేసిన సమగ్ర కులగల నివేదికను బయటపెట్టాలి, బీసీలు 78 సంవత్సరాల నుండి విద్య, వైద్య, ఉపాధి, రాజకీయంగా



సామాజికంగా చాలా వెనుకబడ్డారు నష్టపోయారు అని ఆవేదన వ్యక్తం చేశారు , ఈ కార్యక్రమంలో రాజు, నరేష్ ,తదితరులు పాల్గొన్నారు

## జనగామ జిల్లా పద్మశాలి కుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



**సామాన్యుడి అస్త్రం జనగామ** శ్రీ భక్త మార్కండేశ్వర స్వామి దేవస్థానంలో ఈరోజు పోపా క్యాలెండర్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో. 2026 క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో. పద్మశాలి సంఘం అధ్యక్షులు దోర్నాల వెంకటేశ్వర్లు. సంఘం నాయకులు కె ఎల్ ఎన్ స్వామి. దోర్నాల శ్రీహరి. మచ్చ బాల నరసయ్య. ఏల జనార్ధన్. కాముని శ్రీనివాస్ బాబు. మాదాసు ఎల్లయ్య. చింత కింది వేణుమాధవ్ చెరుపల్లి శ్రీహరి. కార్యవర్గ సభ్యులు అందరూ పాల్గొన్నారు. నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

సీనియర్ నాయకులు తాజా మాజీ సర్పంచ్ తిర్మల్ రెడ్డి
సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం



**సామాన్యుడి అస్త్రం గజ్వేల్** పాములపర్తి గ్రామనికి చెందిన గంగమొల్ల నర్సింలు(60)అనారోగ్యంతో మరణించడం జరిగింది.దవిషయం తెలుసుకున్న సీనియర్ నాయకులు తాజా మాజీ సర్పంచ్ తిర్మల్ రెడ్డి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సహాయం అందజేశారు. వారితోపాటు మండల్ అధ్యక్షుడు కనకయ్య గౌడ్ గ్రామ అధ్యక్షుడు క్రాంతి కుమార్ కొండపోచమ్మ డైరెక్టర్ కిషన్ దేగల నర్సింలు లక్ష్మణ్ కాళిదాస్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## పోతిరెడ్డి పేటలో గడ్డివాము అగ్నిప్రమాదం

నిరుపేద రైతు దీనావస్థ



**సామాన్యుడి అస్త్రం కమలాపూర్ :** హుజూరాబాద్ మండలం పోతిరెడ్డి పేట గ్రామంలో మంగళవారం (జనవరి 6, 2026) సాయంత్రం అనుకోని అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన దేవుని చెన్నయ్యకు సంబంధించిన గడ్డివాము అకస్మాత్తుగా మంటల్లో చిక్కుకుని పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటనలో సుమారు రూ.10,000 విలువైన గడ్డి పూర్తిగా కాలిపోయినట్లు బాధితుడు తెలిపాడు. నిరుపేద కుటుంబానికి చెందిన తాను మళ్లీ గడ్డి కొనుగోలు చేసే ఆర్థిక స్తోమత లేక తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు. తన వద్ద ఉన్న మూగజీవాలైన గేదెలు ఆకలితో అలమటించకుండా చూసుకోవడం తనకు పెద్ద సవాలుగా మారిందని పేర్కొన్నాడు. ఈ అగ్నిప్రమాదాన్ని విపత్తుగా పరిగణించి ప్రభుత్వం వెంటనే స్పందించి తగిన ఆర్థిక సహాయం అందించాలని బాధితుడు దీనంగా కోరుతున్నాడు

## ఉపసర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడిగా దొంతరవేన రమేష్

ఏకగ్రీవంగా ఎన్నికైన జమ్మికుంట మండల ఉపసర్పంచులు



**సామాన్యుడి అస్త్రం హుజురాబాద్ :** జమ్మికుంట మండల ఉపసర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడిగా మాచనపల్లి గ్రామ ఉపసర్పంచ్ దొంతరవేన రమేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం జమ్మికుంటలో నిర్వహించిన మండల ఉపసర్పంచుల సమావేశంలో మండలంలోని 15 మంది ఉపసర్పంచులు ఏకగ్రీవంగా రమేష్‌కు మద్దతు తెలపడంతో ఆయన మండల అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఎన్నిక అనంతరం నిర్వహించిన సమావేశంలో నూతన అధ్యక్షుడు దొంతరవేన రమేష్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన సహచర ఉపసర్పంచులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాల అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్న ఆయన, ఉపసర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. అలాగే కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆశీస్సులతో కేంద్ర ప్రభుత్వం నుండి అభివృద్ధి నిధులను తీసుకువచ్చి గ్రామాల మౌలిక వసతుల అభివృద్ధికి వినియోగించేలా ప్రయత్నిస్తానని తెలిపారు. ఉపసర్పంచుల హక్కులు, బాధ్యతలను బలోపేతం చేయడంతో పాటు గ్రామాల సమగ్ర అభివృద్ధికి ఫోరం ద్వారా సమిష్టిగా ముందుకు సాగుతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండలంలోని పలువురు ఉపసర్పంచులు పాల్గొని నూతన అధ్యక్షుడికి అభినందనలు తెలిపారు

## శ్రీరాములపల్లి గ్రామంలో విద్యుత్ శాఖ ప్రజాబాట కార్యక్రమం

రైతులు, గ్రామస్తుల సమస్యలపై స్పందించిన అధికారులు




**సామాన్యుడి అస్త్రం ఇల్లందకుంట :** శ్రీరాములపల్లి గ్రామంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజాబాట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమకు ఎదురవుతున్న విద్యుత్ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా సంబంధిత శాఖ ఏఈ సుష్మ మాట్లాడుతూ, గ్రామంలో ఉన్న విద్యుత్ సరఫరా వ్యవస్థలు, ట్రాన్స్‌ఫార్మర్లు, లైన్ సమస్యలు, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లపై ఏవైనా ఇబ్బందులు ఉంటే ప్రజలు నిర్భయంగా తెలియజేయాలని సూచించారు. గ్రామస్థుల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు. రైతులు సరఫరా, లైన్ బ్రేక్‌డౌన్‌లు, లో వోల్టేజ్ సమస్యలపై అధికారులకు విన్నవించారు. దీనిపై స్పందించిన అధికారులు త్వరితగతిన సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుత్తికొండ రమ్యరవికుమార్, ఉపసర్పంచ్ ఇంగిలి లక్ష్మయ్య, వార్డు సభ్యులు, కరోబార్ వీరన్న, ఎస్ఎల్ఐ రాములు, లైన్‌మన్ శ్రీనివాస్, ఏఎల్ఎం రాజు, సుధాకర్‌తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు. ప్రజాబాట కార్యక్రమం ద్వారా ప్రజలకు, అధికారులకు మధ్య నేరుగా సంభాషణ జరిగి సమస్యలపై స్పష్టత ఏర్పడిందని గ్రామస్తులు తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు తరచుగా నిర్వహిస్తే ప్రజలకు మరింత ఉపయోగకరంగా ఉంటాయని వారు అభిప్రాయపడ్డారు

## సేవాభావమే నిజమైన విజయానికి మార్గం

: నరహరి ఐఏఎస్
పేదల కోసం పనిచేయడమే మనందరి బాధ్యత



**సామాన్యుడి అస్త్రం వీణవంక :** సమాజంలో ప్రతి పేదవాడికి పెద్దన్నలా నిలబడి సేవ చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, సేవాభావంతో చేసిన కృషే నిజమైన విజయానికి మార్గమని ఆలయ ఫౌండేషన్ మార్గదర్శకులు, సీనియర్ ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి అన్నారు. వీణవంక మండలం వాలభాపూర్ గ్రామానికి చెందిన ఆలయ ఫౌండేషన్ కోఆర్డినేటర్ గుణ సాగర్ భోపాల్‌లోని నరహరి ఐఏఎస్ నివాసాన్ని మర్యాదపూర్వకంగా సందర్శించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జరిగిన చర్చలో నరహరి ఐఏఎస్ పలు కీలక అంశాలపై తన అభిప్రాయాలను వెల్లడించారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా సేవ చేయాల్సిన అవసరం ఉందన్నారు. కేవలం వ్యక్తిగత లాభాలకే పరిమితం కాకుండా, సామాజిక సేవను లక్ష్యంగా చేసుకుని ముందుకు సాగితేనే ఆశయాలు సాకారమవుతాయని పేర్కొన్నారు. పేదల సంక్షేమం, విద్య, ఆరోగ్యం, ఉపాధి వంటి రంగాల్లో ఆలయ ఫౌండేషన్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని కొనియాడారు. ఇలాంటి స్వచ్ఛంద సంస్థలు సమాజంలో మరింత చురుకుగా పనిచేసి సేవలను విస్తృతంగా అందించాలని ఆకాంక్షించారు. సేవాభావంతో చేసే ప్రతి ప్రయత్నం సమాజంలో మార్పుకు దోహదపడుతుందని ఆయన స్పష్టం చేశారు. ఆలయ ఫౌండేషన్ భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి పేదల జీవితాల్లో వెలుగులు నింపాలని నరహరి ఐఏఎస్ ఆకాంక్షించారు

## పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

ముఖ్య అతిథిగా జనగామ జిల్లా పశు వైద్య అధికారి డాక్టర్ ఎస్ మురళీధర్ రావు



**సామాన్యుడి అస్త్రం జనగామ** లింగాల గణపురం మండలంలోని కుందారం గ్రామంలో పశుగణాభివృద్ధి సంస్థ వరంగల్ మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది ఈ శిబిరమును రామ సర్పంచ్ కూకట్ల రాజు ప్రారంభించడం జరిగినది ఇట్టి శిబిరానికి మొత్తం 61 పశువులు రాగా వాటికి డాక్టర్ భగవాన్ రెడ్డి మరియు డాక్టర్ అనిత గర్భకోశ వ్యాధుల నిర్ధారణలు చేసి చికిత్సలు చేయడం జరిగినది ఇట్టి శిబిరానికి ముఖ్యఅతిథిగా జనగామ జిల్లా పశు వైద్య అధికారి డాక్టర్ ఎస్ మురళీధర్ రావు మరియు అసిస్టెంట్ డైరెక్టర్ దేవేందర్ హాజరైనారు ఇట్టి శిబిరం ఉద్దేశించి జిల్లా పశు వైద్య అధికారి మురళీధర్ రావు మాట్లాడుతూ పాడి రైతులు కేవలం ఆడదూడలు పుట్టే లింగ నిర్ధారణ చేసిన సెక్స్ సాటర్డే సెమను వినియోగించుకోవాలని వాటి ద్వారా 90% శాతం ఆడ దూడలు పుట్టే అవకాశం ఉన్నదని దాని ద్వారా పాడి రైతులు ఆర్థికంగా బలోపేతం కావచ్చని వివరించడం జరిగినది అదేవిధంగా ఇట్టి సీమను గోపాలమిత్రాల వద్ద మరియు అన్ని పశు వైద్య కేంద్రాలలో అందుబాటులో ఉన్నాయని వాటిని వినియోగించుకోవాలని కోరడం జరిగినది అదేవిధంగా గ్రామాల్లో గోపాలమిత్రుల సేవలు వినియోగించుకోవాలని ఒకవేళ మూడు కంటే ఎక్కువ కృత్రిమ గర్భధారణ ఒక పశువుకు చేసిన చూడి నిలవనట్లయితే అట్టి పశువులను పశు వైద్య కేంద్రాలలో పరీక్షలు చేయించుకోని చూడు నిలిచే విధంగా చూసుకోవాలని పాడి రైతులను కోరడం జరిగినది ఇట్టి శిబిరానికి పశుగణాఅభివృద్ధి సంస్థ సూపర్వైజర్ జయపాల్ రెడ్డి మరియు స్థానిక విజయ పాల కేంద్రం అధ్యక్షులు బి ఆంజనేయులు ఉప సర్పంచ్ రవి మరియు గోపాలమిత్రులు ఏ వీరస్వామి బి రమేష్ నాగరాజు స్థానిక పాల కేంద్ర సిబ్బంది మరియు పశుసంవర్ధక శాఖ సిబ్బంది పాడి రైతులు పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేయడం జరిగినది

## ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులో కోర్టుకు అటెండ్ అయిన బిజెపి నాయకులు...



**సామాన్యుడి అస్త్రం గజ్వేల్** గత ప్రభుత్వంలో సెప్టెంబర్ 17వ్త తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా గజ్వేల్ పట్టణ కేంద్రంలో ఉన్నటువంటి ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం పైన జాతీయ జెండా ఎగరవేసిన సందర్భంగా పోలీసులు అక్రమంగా పెట్టిన కేసులో నేడు గజ్వేల్ కోర్టులో హాజరైన గజ్జెల్ నియోజకవర్గ నాయకులు బండారి మహేష్ గారు మండల పార్టీ అధ్యక్షులు పంచల అశోక్ గౌడ్ గారు బిజెపి యువ నాయకుడు బెండ సతీష్ గారు మరియు వీరి వెంట అడ్వకేట్లు నరసింహ చారి శ్రీనివాస్ గార్లు ఉన్నారు...

## ద్వారా మహిళా శక్తి అభివృద్ధే లక్ష్యం

బి.ఎన్. రావు హెల్త్ ఫౌండేషన్ చైర్మన్ డా. బి.ఎన్. రావు




**సామాన్యుడి అస్త్రం హుజురాబాద్** మహిళలకు స్వయం ఉపాధి కల్పించి ఆర్థిక స్వావలంబన దిశగా ముందుకు నడిపించడమే లక్ష్యంగా బి.ఎన్. రావు హెల్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ (చీూజ) సహకారంతో ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ బి.ఎన్. రావు తెలిపారు. హుజురాబాద్ పట్టణంలోని కేసీ క్యాంప్ ఆవరణలో ఉన్న చీూజ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ బి.ఎన్. రావు మాట్లాడుతూ, మహిళలు ఆర్థికంగా బలపడితేనే కుటుంబం, సమాజం సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. శిక్షణ ద్వారా పొందిన నైపుణ్యాలను సద్వినియోగం చేసుకుని మహిళలు తమ జీవితాలను మలుచుకోవాలని సూచించారు. శిక్షణ పూర్తయ్యాక పేద మహిళలకు కుట్టు మిషన్లు అందించి స్వయం ఉపాధి అవకాశాలు పెంచేలా ఫౌండేషన్ కృషి చేస్తుందని తెలిపారు. మహిళల సాధికారతకు ఇలాంటి శిక్షణలు అవసరం కరీంనగర్ =ఱూ శ్రీ మహేశ్వర్ గారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, మహిళల సాధికారత మరియు ఆర్థిక స్వావలంబనకు నైపుణ్యాభివృద్ధి శిక్షణలు ఎంతో అవసరమని అన్నారు. మహిళలు శిక్షణలో నేర్చుకున్న నైపుణ్యాలతో తమ కుటుంబాలకు ఆదాయ వనరులు సృష్టించుకోవాలని సూచించారు. చీూజ, బి.ఎన్. రావు హెల్త్ ఫౌండేషన్ కలిసి నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాలు సమాజ అభివృద్ధికి దోహదపడతాయని అభినందించారు. ఉపాధి అవకాశాలే చీూజ లక్ష్యం రమేష్ చీూజ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ జి. రమేష్ గారు మాట్లాడుతూ, నైపుణ్యాభివృద్ధి ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించడమే చీూజ ప్రధాన లక్ష్యమని తెలిపారు. మహిళల కోసం ఇలాంటి శిక్షణ కార్యక్రమాలను బి.ఎన్. రావు హెల్త్ ఫౌండేషన్‌తో కలిసి నిర్వహించడం గర్వకారణమని పేర్కొన్నారు. శిక్షణ పొందిన మహిళలు ఈ అవకాశాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని కోరారు. సర్టిఫికెట్ల పంపిణీ, రెండో బ్యాచ్ ప్రారంభం కేసీ క్యాంప్‌లో నెల రోజుల పాటు నిర్వహించిన ఉచిత కుట్టు శిక్షణను విజయవంతంగా పూర్తిచేసుకున్న మహిళలకు బుధవారం సర్టిఫికెట్లు అందజేశారు. అదే సందర్భంలో రెండో బ్యాచ్ ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చీూజ సిబ్బంది సవిత, అధం తదితరులు పాల్గొన్నారు

# పారిశ్రామిక మణుగూరు ప్రాంతంలో అభివృద్ధి శూన్యం

**ఎమ్మెల్యేలు, ఎంపీలు శిలాఫలకాలు ప్రచారాలే తప్ప చేసింది ఏమీ లేదు**

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు అన్నవరపు కనకయ్య**

**సామాన్యుడి అస్త్రం మణుగూరు :** సిపిఎం మణుగూరు మండల కమిటీ సమావేశం కామ్రేడ్ గుండి భీమయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు అన్నవరపు కనకయ్య మాట్లాడుతూ మణుగూరు ప్రాంతంలో సింగరేణి, బీటీపీఎస్ ఏవి వాటర్ ప్లాంట్ ఉన్నాయి. కానీ ఈ ప్రాంతం అభివృద్ధికి మాత్రం ఈ మూడు సంస్థల నుంచి ఏ మాత్రం సిఎస్ఆర్ నిధులు మణుగూరు ప్రాంత ప్రజలకు పగిడేరు, రేగుల గండి, సాంబయి గూడెం, తెర్లాపురం, తమ్మక్కపేట, కూనవరం. వంటి ప్రధానమైన గ్రామంలలో కార్మిక వాడల్లో ఖర్చు పెట్టట్లేదని, సిఎస్ఆర్ నిధులు పక్క జిల్లాకు తరలిస్తున్నారని, స్థానిక ప్రజాప్రతిని నిర్లక్ష్యం కారణంగానే సిఎస్ఆర్ నిధుల పక్కదారి పడుతూనే ఉన్నాయి. ఆదివాసి గ్రామాలు విద్య, వైద్యం, రహదారులకు ఖర్చు పెట్టాల్సినటువంటి నిధులు కూడా సరిగా ఖర్చు పెట్టట్లేదని మణుగూరు ప్రాంతంలో సింగరేణి ఆధ్వర్యంలో హాస్పిటల్ ఏర్పాటు చేస్తే నిర్వాసితులతో నిర్వాసిత గ్రామాల ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉంటుందని సింగరేణి మాత్రం ఆ పని చేయట్లేదు. బిటీపీస్, ఏవి వాటర్ ప్లాంట్ సంస్థలు కూడా మణుగూరు ప్రాంతానికి నిధులు కేటాయించడంలో పూర్తిగా వైఫల్యం చెందుతున్నారని రాష్ట్ర మంత్రులకు వారి కేటాయించబడిన గ్రామాలకు సిఎస్ఆర్ నిధులు మళ్ళిస్తున్నారని అన్నారు. మణుగూరు పట్టణ అభివృద్ధి చెందాలంటే సిఎస్ఆర్ నిధులతోపాటు వెనకబడిన గ్రామాలకు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించి అంతర్గత రోడ్లు మంచినీళ్లు,కరెంటు రైతులకు కలవర్టులు, కాలవలు, ఒరి చేనులకు నీరు అందే విధంగా ఏర్పాటు చేయాలని అన్నారు. ముగ్గురు మంత్రులు ఉన్నా మణుగూరు అభివృద్ధి మాత్రం శూన్యమని కాంట్రాక్టర్లు జేబులు




నింపేందుకు ఉన్నంత ప్రేమ పేద ప్రజల అభివృద్ధిపై లేదని సంక్షేమ పథకాలు ప్రజలకు అందాలని అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు, సిపిఎం సీనియర్ నాయకుడు కొడిశాల రాములు, పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యుడు బొల్లం రాజు, దామల్ల వెంకన్న, పార్టీ మండల కమిటీ సభ్యులు ఉప్పతలనరసింహారావు, కొంద్రు గౌరీ, పల్లపు బూర సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సర్పంచిలకు ఉపసర్పంచిల సన్మాన కార్యక్రమనికి ఐటీడీఏ పీఓ ను ఆహ్వానించిన జిఎల్ఎస్

**- జెఎసి చైర్మన్**



**సామాన్యుడి అస్త్రం :** ఐ.టి.డి.ఎ. భద్రాచలం ప్రాజెక్ట్ అధికారి (పి.ఓ.) ను మర్యాద పూర్వకంగా కలిసి ఈ నెల 12.01.2026 తారీకున జిఎల్ఎస్ జెఎసి ఆధ్వర్యంలో కొత్తగూడెం క్లబ్ లో ఏర్పాటు చేసిన సర్పంచ్ -ఉప సర్పంచ్ సన్మాన మహోత్సవ అభినందన సభకు హాజరు కావాలని ఆహ్వానించిన జెఎస చైర్మన్ ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ మరియు బృందం.ఎ12-01-2026 న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో కొత్తగూడెం క్లబ్ వేదికగా నూతనంగా ఎన్నికైన గిరిజన లంబాడి సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ లకు గిరిజన లంబాడి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మాన మహోత్సవ కార్యక్రమానికి హాజరు కావాలని ఆహ్వానించి శాలుతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.పి.ఓ. ను కలిసి వారిలో వైస్ చైర్మన్ లు లావుడ్య ప్రసాద్ నాయక్, లకావత్ వెంకటేశ్వర్లు, భూక్యా వెంకట్,అధికార ప్రతినిధి రవి రాథోడ్,జాయింట్ సెక్రటరీ జర్పుల లచ్చు నాయక్ తదితరులు.

## సర్పంచి, ఉప సర్పంచిని సన్మానించినా పార్టీ నాయకులు



**సామాన్యుడి అస్త్రం అశ్వారావుపేట :** అశ్వారావుపేట నియోజకవర్గం చంద్రుగొండ మండలం మద్దుకూరు గ్రామం పంచాయతీ కి నూతనముగా గెలిచిన సర్పంచ్ కోడెం కృష్ణవేణి, ఉపసర్పంచ్ బడికల శ్రావణ్,వార్డు సభ్యుల ను మరియు సీనియర్ నాయకులు నల్లమోతు వెంకటనారాయణ, మేడ మోహనరావు, పూసం వెంకటేశ్వర్లు మాజీ సర్పంచ్, రాజకుమార్ లను కలిసి శాల్వతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన అశ్వారావుపేట నియోజకవర్గ నాయకురాలు వగ్గెల పూజ వారితో దమ్మపేట మండలం ఆర్లపెంట మాజీ సర్పంచ్ తొలేం మల్లేశ్, పాల్గొన్నారు

## జనగామ చౌరస్తాలో కేటీఆర్ దిష్టి బొమ్మను ఉరితీసిన జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు



**సామాన్యుడి అస్త్రం జనగామ** జనగామ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బోనాసి క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో, రాహుల్ గాంధీ పైన అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన కేటీఆర్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసిస్తూ, జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ చౌరస్తా లో కే.టీ.ఆర్ బొమ్మను ఉరి తీశారు యూత్ కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ ని దూషించే స్థాయి బీ ఆర్ ఎస్ నాయకులకు లేదని, దేశం కోసం సర్వత్యాగాలు చేసిన కుటుంబం అని గుర్తు చేస్తూ, కెసిఆర్ కేటీఆర్ సకుటుంబంగా వెళ్లి సోనియా గాంధీ కాళ్ల పైన పడిన విషయం గుర్తు గుర్తించుకోవాలని అన్నారు, సోనియా గాంధీ నాయకత్వనే కాంగ్రెస్ పార్టీ ఆలోచనతోనే ఈ రోజు మనం అనుభవిస్తున్న తెలంగాణ రాష్ట్రం అని అన్నారు, ఈ కార్యక్రమానికి జిల్లా ఇంచార్జ్ మిట్టపల్లి వెంకటేష్ హాజరవగా మండల అధ్యక్షులు ఎద్దు హరీష్, ఎండి అబ్బాస్, మారబోయిన ప్రకాష్, నియోజకవర్గ నాయకులు చిటకోయిలా హరీష్ , రాకేష్, ప్రసాద్, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ జస్లీన్, కో కోఆర్డినేటర్ పడిగం మహేష్, మండల పట్టణ యూత్ నాయకులు విజయ్, సోహెల్ శ్రేష్మాన్, కనకరాజ్, నిఖిల్ ఉదయ్ లక్కీ, అరవింద్ తదితర నాయకులు పాల్గొనడం జరిగింది

# సింగరేణి ఆసుపత్రులలో స్పెషలిస్టుల నియామకానికి ఇంటర్వ్యూలు

**పెద్ద సంఖ్యలో హాజరైన అభ్యర్థులు**

**మొత్తం 9 స్పెషలిస్ట్ విభాగాలలో 32 మంది వైద్య నిపుణుల నియామకం కోసం ఇంటర్వ్యూలు**

**సామాన్యుడి అస్త్రం మణుగూరు :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశం మేరకు సింగరేణి వ్యాప్తంగా ఉన్న ఆసుపత్రులలో స్పెషలిస్ట్ డాక్టర్ల నియామకం కోసం యాజమాన్యం హైదరాబాద్ సింగరేణి భవన్ లో గురు, శుక్రవారాల్లో డైరెక్టర్ పర్సనల్ గౌతమ్ పొట్రు సారథ్యంలో ఇంటర్వ్యూలను నిర్వహిస్తోంది. గురువారం నిర్వహించిన ఇంటర్వ్యూలకు పెద్ద ఎత్తున అభ్యర్థులు హాజరయ్యారు. కార్మికులకు, వారి కుటుంబ సభ్యులకు ఉత్తమ వైద్య సేవలు అందించాలన్న ఉద్దేశంతో సింగరేణి యాజమాన్యం అన్ని ఆసుపత్రుల్లో ఉన్న ఖాళీలను గుర్తించి వీటి భర్తీ కోసం ఈ ఇంటర్వ్యూలను నిర్వహిస్తోంది. గురువారం జనరల్ సర్జన్ 4 పోస్టులు, గైనకాలజిస్ట్ 7 పోస్టులు, పిడియాట్రీషియన్ 4, చెస్ట్ ఫిజీషియన్ 3 పోస్టులు, ఈఎన్టి సర్జన్ 2 పోస్టులకు ఇంటర్వ్యూలు జరిపారు. ఈ పోస్టులకు 74 మంది అభ్యర్థులు హాజరయ్యారు. శుక్రవారం మరో నాలుగు విభాగాలలో అనస్థీటిస్ట్-7, పాథాలజిస్ట్-1, హెల్త్





ఆఫీసర్-3, సైకియాట్రిస్ట్-1 పోస్టులకు ఇంటర్వ్యూలు జరపనున్నారు. సీనియర్ ప్రభుత్వ వైద్య నిపుణుల బృందం ఈ ఇంటర్వ్యూలను నిర్వహిస్తోంది. జి.ఎం పర్సనల్ ఈఈ, రిక్రూట్మెంట్ సెల్ మురళీధర్ రావు, సీఎంవో కిరణ్ రాజ్ కుమార్, డాక్టర్ సునీల తదితరులు పాల్గొన్నారు.

# జనగామ గుండ్ల గడ్డ లో సంక్రాంతి సంబరాలు

**: రంగవల్లుల పోటీల్లో అలరించిన మహిళలు**

**సామాన్యుడి అస్త్రం జనగామ** తెలుగువారి అతిపెద్ద పండుగ సంక్రాంతిని పురస్కరించుకొని జనగామ జిల్లా జనగామ గుండ్లగడ్డ లో సెంట్రల్ మినిస్టర్ ఆఫ్ టూల్స్ డిజైనింగ్ ఎం ఎస్ ఎం న్యూఢిల్లీ వారి ఆధ్వర్యంలో మహిళలకు జ్యూట్ బ్యాగుల శిక్షణ నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా జె ఎస్ ఎస్ బోర్డు మెంబరు భాష్ప వరలక్ష్మి ఆధ్వర్యంలో మరియు పర్యవేక్షకులు బి.స్వరూపరాణి, మరియు గెస్ట్ ఫ్యాకల్టీ వి.మాధురి, బంద్రు వసంత మహిళలకు ఘనంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు సంక్రాంతి సాంప్రదాయాలను ప్రతిబింబించేలా సాగిన ఈ వేడుకల్లో స్థానిక మహిళలు మరియు శిక్షణ పొందుతున్న అభ్యర్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు నేలపై విరిసిన రంగుల హరివిల్లు బుధవారం ఉదయం నుంచే శిక్షణ కేంద్రం ప్రాంగణం లో మహిళల కోలాహలం సందడిగా మారింది చుక్కల ముగ్గులు తీరు తీర్పుల రంగవల్లులు, రథం ముగ్గులు, హరిదాసు బసవన్న సంక్రాంతి విశిష్టతను చాటి చెప్పే గొబ్బెమ్మల ముగ్గులతో ప్రాంగణం అంత రంగుల హరివిల్లులను తలపించింది. మహిళలు తమ సృజనాత్మకతకు పదును పెట్టి ప్రకృతి సిద్ధమైన రంగులతో ఆకర్షణీయమైన ముగ్గులను తీర్చిదిద్దారు. స్వయం ఉపాధితో పాటు సాంప్రదాయానికి ఈ సందర్భంగా శిక్షణ కేంద్రం నిర్వహకులు మాట్లాడుతూ మహిళలకు జ్యూట్ బ్యాగుల తయారీలో శిక్షణ ఇచ్చి వారిని ఆర్థికంగా నిలదొక్కు కునేలా చేయడమే కాకుండా





ఇలాంటి పండుగ వేడుకల ద్వారా వారిలో ఉత్సాహాన్ని నింపడం మాకు ఏంతో సంతోషంగా ఉందన్నారు. మన సంస్కృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని అందుకే ప్రతి ఏటా ఈ ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ముగ్గుల పోటీల్లో ప్రతిభ కనబరిచిన మహిళలను న్యాయ నిర్ణీతలు ఎంపిక చేశారు విజేతలకు నిర్వాహకులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరిని నిర్వాహకులు అభినందించారు ఈ కార్యక్రమంలో శిక్షణ కేంద్రం సిబ్బంది స్థానిక మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## కేంద్రీయ విద్యాలయం నవోదయ విద్యాలయం మంజూరు చేయాలని

**విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం సీనియర్ అధికారి వినతి పత్రం ఇచ్చిన బిర్రు ఇస్తారి**



**సామాన్యుడి అస్త్రం జనగామ** గురువారం రోజున హైదరాబాదులోని నాగరత్న సేవా సంఘం అధ్యక్షుడు బిర్రు ఇస్తారి ఆధ్వర్యంలో రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం సీనియర్ అధికారి కేంద్రీయ విద్యాలయం నవోదయ విద్యాలయం మంజూరు చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది అధికారి మాట్లాడుతూ కేంద్రీయ విద్యాలయం ప్రభుత్వ పరిశీలనలో ఉందన్నారు నవోదయ విద్యాలయం మంజూరు కొరకు మా వంతు సహకారం అందిస్తామని ఆయన మాటివ్వడం జరిగింది బిర్రు ఇస్తారి మాట్లాడుతూ విద్యాసంస్థలు రావడం వలన జనగాం జిల్లాలో కేంద్రీయ విద్యాలయం మరియు నవోదయ విద్యాలయం రావడం వలన జనగాం విద్యాసంస్థ మంజూరు అవుతే మారుతుంది జనగాం జిల్లాలోని విద్యార్థులు విద్యావేత్తలుగా తయారవుతారు రాష్ట్ర ప్రభుత్వానికి మరియు కేంద్ర ప్రభుత్వానికి త్వరగా కేంద్రీయ విద్యాలయం మరియు నవోదయ విద్యాలయం మంజూరు చేయాలని ప్రార్థిస్తున్నా

## జమ్మికుంటలో ఉచిత చర్మవ్యాధుల వైద్య శిబిరం

**మైనార్టీ బాలికల హాస్టల్‌లో వనిత స్కిన్ క్లినిక్ సేవలు**



**సామాన్యుడి అస్త్రం హుజురాబాద్ :** జమ్మికుంట పట్టణంలోని ఇందిరా నగర్‌లో ఉన్న మైనార్టీ బాలికల హాస్టల్‌లో వనిత స్కిన్ క్లినిక్ ఆధ్వర్యంలో ఈరోజు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో చర్మవ్యాధులపై నిపుణురాలైన డాక్టర్ ఎం. ప్రశాంతి బాలికలను ఉచితంగా పరీక్షించి అవసరమైన వైద్య సేవలతో పాటు మందులను అందజేశారు. ఈ సందర్భంగా చర్మవ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యక్తిగత పరిశుభ్రత, ఆహార నియమాలు, జీవనశైలి మార్పులపై బాలికలకు అవగాహన కల్పించారు. ముందస్తు జాగ్రత్తలతో అనేక చర్మ సమస్యలను నివారించవచ్చని డాక్టర్ ప్రశాంతి తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరం వల్ల బాలికలు ఎంతో లాభం పొందారని హాస్టల్ నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వనిత స్కిన్ క్లినిక్ యాజమాన్యం శ్రీనివాస్, రాజేష్, రాఘవేంద్రలతో పాటు క్లినిక్ సిబ్బంది పాల్గొని శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు

# ఇందుకూరుపేట ఆర్ అండ్ అండ్ బి రోడ్డు పాడైపోతున్న దుస్థితి

**వీల్స్ ట్రాక్టర్ల వల్ల రోడ్డు మొత్తం గీతలు పడి రోడ్ పగిలింపు**

**పట్టించుకోని ఆర్ అండ్ బి అధికారులు**

**ఆర్ అండ్ బి అధికారులు నిర్లక్ష్యం కోట్లు రూపాయలు నిధులు పెట్టి వేసిన రోడ్డు నేలపాలు**

**సామాన్యుడు అస్త్రం దేవీపట్నం :** మండలం లో పోతవరం నుండి గోకవరం ఆర్ అండ్ బి రోడ్డు వీల్స్ ట్రాక్టర్లు తిరగడం వల్ల కోట్లు రూపాయలేట్టి వేసిన రోడ్డు నేలపాలవుతుంది. గత కొన్ని నెలలుగా ఆర్ అండ్ బి నిర్లక్ష్యం కారణంగా రోడ్ పాడైపోతున్నాయని వాహనా దారులు పత్రిక ముఖంగా తెలియజేశారు. ఆర్ అండ్ బి అధికారులు నిర్లక్ష్యం కారణంగా కోట్లు రూపాయలు



నిధులుతో వేసిన ఇందుకూరుపేట గోకవరం రోడ్డు రోజురోజుకీ పాడైపోతుంది. గత వైసిపి పాలనల ఇందుకూరుపేట గోకవరం ఆర్ అండ్ బి రోడ్డు జరిగింది. రోడ్ వేసి సుమారు 5 సంవత్సరాల పూర్తి కాకుండానే ఆర్ అండ్ బి అధికారులు నిర్లక్ష్యం కారణంగా వీల్స్ ట్రాక్టర్లు నిత్యం తిరుగుతూ రోడ్లు పాడు చేస్తున్న సంబంధించిన అధికారులు పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వీల్స్ ట్రాక్టర్ల పైన చర్యలు తీసుకోవాలని పరువురు కోరుతున్నారు.....

## జనగామ అమ్మ క్యాంటీన్ ఆధ్వర్యంలో జిల్లా ఆస్పత్రి వద్ద అన్నదాన కార్యక్రమం



**సామాన్యుడి అస్త్రం జనగామ** జనగామ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ 12వ వార్డు బిఆర్ఎస్ నాయకుడు గుర్రం భూలక్ష్మి నాగరాజు పుట్టినరోజు సందర్భంగా బింగి నరసింహులు జనగామ జిల్లా ఆస్పత్రి వద్ద వైద్యం కోసం వచ్చిన ప్రజలకు మహా అన్న సమర్పణ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు జరిపించారు ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజు మాట్లాడుతూ జనగామ పట్టణంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేనేత నాయకుడిగా జనగామ పట్టణ బిఆర్ఎస్ నాయకుడు గుర్రం నాగరాజు కి జనగామ అమ్మ ఫౌండేషన్ టీం తరఫున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు నిత్యం సామాజిక సేవా కార్యక్రమాలలో తన వంతు సహకారం అందిస్తూ మానవత్వాన్ని చాటుకుంటున్నారని ఈరోజు పుట్టినరోజు సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన బీంగి నరసింహులు ధన్యవాదాలు యువత ప్రతి ఒక్కరు తమ పుట్టినరోజు వేడుకల సందర్భంగా ఆకలితో ఉన్నవారికి ఒక పూట ఆకలి తీర్చాలని ఆకలి చావులు లేకుండా భారతదేశంలో నియంత్రినే లక్ష్యంగా ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ప్రజలకు యువతకు పిలుపునిచ్చారు ఈ సేవా కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కొయ్యడ రవి,బింగి నర్సింహులు, ఎండి యాకూబ్, కొయ్యడ విశ్వ, ఎండి అఫ్రోజ్, ఎండి మొహమ్మద్ పాషా తదితరులు పాల్గొన్నారు

